# గత ప్రభుత్వం తగ్గించిన క్వాంటం ఆఫ్ పెన్షన్ పునరుద్ధించాలి

- పెన్షనర్ల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దన్న గౌడ్ డిమాండ్



విశ్రాంత ఉద్యోగుల సమావేశంలో ప్రసంగిస్తున్న జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దన్న గౌడ్

**కళ్యాణదుర్గం, ఆగస్టు 10 ప్రభాతవార్త**

విశ్రాంత ఉద్యోగులకు వయస్సు రీత్యా ఇచ్చే క్వాంటం ఆఫ్ పెన్షన్ గత ప్రభుత్వం తగ్గించిందని ప్రస్తుతం కూటమి ప్రభుత్వం పునరుద్ధించేందుకు చర్యలు తీసుకోవాలని పెన్షనర్ల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దన్న గౌడ్ డిమాండ్ చేశారు. ఆదివారం కళ్యాణదుర్గం పట్టణంలోని పెన్షనర్ల భవన్ సమావేశ భవనంలో స్థానిక అధ్యక్షులు మల్లికార్జున అధ్యక్షతన జరిగిన పెన్షనర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పీఆర్సి బకాయిలు నాలుగు విడతల బకాయిలు చెల్లించాలని, నగదు రహిత చికిత్సలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని, 1000 కోట్లతో కార్పస్ ఫండ్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంఘ ప్రధాన కార్యదర్శి శీలా జయ రామప్ప, ఆర్గనైజింగ్ సెక్రటరీ ప్రభాకర్, మల్లికార్జున, తిప్పేస్వామి భగవాన్ శివప్రసాద్ కృష్ణమూర్తి, ఇస్మాయిల్ మరెన్న, ఓబులప్ప నరసింహులు పాల్గొన్నారు.

# మోసం చేయడం చంద్రబాబు నైజం

- ఏడాదిన్నరైనా హామీలు అమలు చేయడం లేదు
- ప్రభుత్వ పనితీరుపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత
- కన్వీనర్ పాల బండ్ల చంద్రశేఖర్



ప్రచారం చేస్తున్న దృశ్యం

**బ్రహ్మసముద్రం, ఆగస్టు 10, ప్రభాతవార్త**

ఎన్నికలకు ముందు ప్రజలకు హామీలు ఇవ్వడం, అధికారంలోకి వచ్చిన తరువాత వాటిని తుంగలో తొక్కి ప్రజలను మోసం చేయడం సీఎం చంద్రబాబునాయుడి నైజం అని బ్రహ్మసముద్రం మండల కన్వీనర్ పాలబండ్ల చంద్రశేఖర్ రెడ్డి విమర్శించారు. బ్రహ్మసముద్రం మండలం పాలవెంకటాపురం గ్రామంలో బాబు ష్యూరిటీమోసం గ్యారెంటీ కార్యక్రమాన్ని పాలబండ్ల చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. పాలవెంకటాపురం గ్రామంలో ఇంటింటికీ వెళ్లి చంద్రబాబు మోసాలను వివరించారు ఈ సందర్భంగా పాలబండ్ల చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికలకు ముందు కూటమి నేతలు సూపర్ సిక్స్ పేరుతో అమలు సాధ్యం కాని హామీలు ఇచ్చి అధి కారంలోకి వచ్చిన తరువాత వాటిని అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తున్నారని మండిపడ్డారు. అన్ని వర్గాలకు మేలు చేసే విధంగా జగనన్న ప్రభుత్వంలో కరోనా కష్టకాలంలో కూడా సంక్షేమ పథకాలు అమలు చేశామని ఆయన గుర్తుచేశారు. ఏడాది తిరగక ముందే కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత కనిపిస్తుందన్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలే తగిన గుణపాఠం చెప్పడం ఖాయమన్నారు. అనంతరం గ్రామ కమిటీలను ఎన్ను కొన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# మూఢనమ్మకాలపై అవగాహన సదస్సు

**బ్రహ్మ సముద్రం ఆగస్టు 10 ప్రభాతవార్త**






మూఢనమ్మకాలపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

బ్రహ్మసముద్రం మండలపరిధి లోని వేపులపర్తి గ్రామం నందు జనవిజ్ఞాన వేదిక మండల మహాసభ ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో మూఢ నమ్మకాల పైన అసత్య ప్రచారాలు శాస్త్ర దృకృథం వర్ధిల్లాలి సమాజంలో జరుగుతున్నటువంటి మూఢనమ్మకాలను అరి కట్టాలని గ్రామాలలో ఈ యొక్క మండల మహాసభలు జరుగుతున్నట్లు రాష్ట్ర నాయకులు సాకే భాస్కర్ సార్ అలాగే జిల్లా అధ్యక్షులు లక్ష్మి నారాయణ తెలియజేశారు. అలాగే ఈరోజు కార్యక్రమంలోగ్రామ సర్పంచ్ కుమారుడు మంజునాథ్ జె వి.వి రాష్ట్ర నాయకులు సాకే భాస్కర్ జిల్లా అధ్యక్షులు లక్ష్మీనారాయణ రాయదుర్గం అధ్యక్షులు వీరన్న, బీమయ్య మ్యాజిక్ షో యూత్ కన్వీనర్ రాఘవేంద్ర, మంతెష్, మండల అధ్యక్షులు చనమల్లప్ప పాల్గొన్నారు..

# భైరవాణి తిప్ప ప్రాజెక్టుకు జలకళ

**బ్రహ్మసముద్రం ఆగస్టు 10 ప్రభాతవార్త**



భైరవని తిప్ప ప్రాజెక్టుకు నీరు చేరిన దృశ్యం

బ్రహ్మ సముద్రం మండల పరిధిలోని భైరవానితి ప్పభైరవాణితిప్ప ప్రాజెక్టు కు కర్ణాటకలో కురిసిన వర్షాలకు వరద తాకిడి మొదలైంది. కర్ణాటక ప్రాంతంలో రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు వేదవతి నది ఉధృతంగా ప్రవహిస్తుంది. ఆ వరద నీరంతా బి టి.పి లోకి చేరుతుంది. ప్రాజెక్టు లో 1646 అడుగుల నీరు చేరింది. మరో 10 అడుగుల నీటి మట్టం పెరిగితే గేట్లు ఎత్తేస్తారు ఇంకనూ వారడంవస్తూనే ఉంది ఈ ప్రాజెక్టు లో 2 టి యం సి ల నీరు నిల్వ చేసుకోవచ్చు. పూర్తి స్థాయి లో ప్రాజెక్టుకు నీరు చేరితే కుడి, ఎడమ కాలువల ద్వారా 12వేల ఎకరాలకు సాగునీరు విడుదల చేయాలని అధికారులు భావిస్తున్నారు.

# సీపీఐ మండల కార్యదర్శిగా రాము రాయల్ రెండోసారి ఎంపిక

**గుంతకల్లు, ఆగస్టు 10 ప్రభాతవార్త**



రాము రాయల్

భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) మండల కార్యదర్శిగా రాము రాయల్ రెండోసారి ఎంపికయ్యారు. ఆ పార్టీ పట్టణ 14వ మహాసభల సందర్భంగా నూతన కమిటీలను ఎంపిక చేశారు. గత మూడేళ్ల కాలంలో రాము రాయల్ ప్రజా సమస్యల పట్ల ఉద్యమాలు చేస్తూ మన్ననలు పొందారు. అలాగే పార్టీ బలోపేతం కోసం కృషి చేశారు. దీంతో గుర్తించిన పార్టీ నాయకులు రెండోసారి ఆయనకు అవకాశం కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన సేవలు గుర్తించి రెండోసారి అవకాశం ఇచ్చిన అధినాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారానికి మరింత అంకితభావంతో కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.

# వధూవరులను ఆశీర్వదించిన వాల్మీకి సంఘం అధ్యక్షులు



నూతన దంపతులతో వాల్మీకి సంఘం అధ్యక్షులు

**డి.హిరెహాళ్ ఆగస్టు 10 ప్రభాతవార్త**

రాయదుర్గం నియోజకవర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు నాయ కుల బండి క్రిష్టప్ప వివాహ రిసెప్షన్ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆదివారం రాయదుర్గం మండలం 74 ఉడెగోళం వద్ద ఉన్న మద్దానేశ్వరస్వామి కళ్యాణ మండపంలో జరిగినవారి రాయదుర్గం పట్టణం ముదిరాజ్ కాలనీ చెందిన దాసరి వారి పెళ్లి పిలుపు మేరకు ఆ సంక్షేమ సేవా సమితి సభ్యులు అజయ్ టైలర్ రఘు, మిత్రులతో కలిసి వివాహ రిసెప్షన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. పద్మావతి, రామాంజనేయులు యాదవ్ దంపతుల ఆహ్వానం మేరకు వివాహ రిసెప్షన్ వేడుకల్లో పాల్గొని నూతన దంపతులు అరవింద్ యాదవ్, అఖిల్‌యాదవ్‌లను దీవించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రాయదుర్గం పట్టణం కోతిగుట్టకు చెందిన కుమార్ దంపతుల ఆహ్వానం మేరకు నూతన గృహప్రవేశంలో పాల్గొన్నారు. గృహప్రవేశం సందర్భంగా ఏర్పాటు చేసిన పూజల్లో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కలు తీర్చుకుని దంపతులను అభినందించారు. ఈ కార్యక్రమాల్లో మిత్రులు విశ్రాంతి ఉద్యోగి గొల్ల గోపాల్, లక్ష్మీనారాయణ హమాలి యూనియన్ సంఘం సభ్యులు బండి గొల్ల నాగరాజు, గొల్ల లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎరువులు కొరతను నివారించాలి

- ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బిహెచ్ రాయుడు డిమాండ్


**బెలుగుప్ప, ఆగస్టు 10 ప్రభాతవార్త**



బిహెచ్ రాయుడు

పంటలకు అవసరమైన ఎరువులను అందుబాటులో ఉంచాలని, ముఖ్యంగా యూరియా కొరతను నివారించాలని, పెరిగిన ఎరువుల ధరలను తగ్గించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బిహెచ్ రాయుడు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలకు సరఫరా చేస్తున్న ఎరువులల్లో 70 నుంచి 80 శాతం ప్రైవేటు వ్యాపారులకు కేటాయిస్తున్నారని, సొసైటీలకు, డీసీఎంఎస్‌లకు అరకొరగా కేటాయించడంతో ప్రైవేటు ఎరువుల వ్యాపారస్తులు ఎరువుల కొరతను సృష్టించి అధిక ధరలకు అమ్మి లాభాలు గడిస్తున్నారన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు అవసరమైన ఎరువులు అందుబాటులో ఉంచటంలో విఫలమవుతున్నాయన్నారు. కేంద్ర ప్రభుత్వం ఎరువుల సబ్సిడీపై కోత విధించి ఈ విషయాన్ని కప్పిపుచ్చుకోవడానికి ఎక్కువగా ఎరువులు వాడుతున్నారని రైతులపై నెపం నెట్టి తప్పించుకోవడం సిగ్గు చేటున్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి ఖరీఫ్ సీజన్‌లో రైతాంగానికి అవసరమైన ఎరువులను అందుబాటులో తీసుకొచ్చి ప్రభుత్వ ఏజెన్సీల ద్వారానే అందించాలని, తద్వారా ప్రవేటు వ్యాపారస్తుల బ్లాక్ మార్కెట్‌ను అరికట్టాలని, పెరిగిన ఎరువులు ధరలు తక్షణమే తగ్గించాలనిబి హెచ్ రాయుడు విజ్ఞప్తి చేశారు.

# ఇల్లు కూలి లక్షల్లో నష్టం



కూలిన ఇల్లు, కూలిన ఇంటి యజమాని

**బెలుగుప్ప, ఆగస్టు 10 ప్రభాతవార్త**

బెలుగుప్ప మండల పరిధిలో ఎరగుడి గ్రామంలో మూడు రోజుల నుంచి వర్షాలు కురవడం వల్ల ఆ గ్రామానికి చెందిన బోయ గంగమ్మ వైఫాఫ్ మల్లికార్జున దంపతుల ఇల్లు కూలి లక్షల్లో నష్టం వాటిల్లినట్లు వారు తెలిపారు. ప్రభుత్వం వారు వెంటనే స్పందించి ఆర్థిక సహాయం చేయాలని వేడుకున్నారు. అందులో భాగంగా ఉండటానికి ఇల్లు లేదని, వెంటనే మంజూరు చేయాలని వారు కోరారు.

# గాయత్రీ దేవాలయంలో వైభవంగా వేడుకలు






ప్రత్యేక అలంకరణలో వేదమాత గాయత్రి, కలశాలతో అనిల్ కుమార్ తదితరులు

**హిందూపురం ఆగస్టు 10 ప్రభాతవార్త**

పట్టణంలోని శ్రీ గాయత్రి మాత దేవాలయంలో ప్రతిపత్తి(జయంతి) సందర్భంగా ఆదివారం బ్రాహ్మణ సేవా సంఘం నేతృతంలో విశేష పూజలు అర్చనలు అభిషేకాలు నిర్వహించారు. వేదమాతను దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఈ సందర్భంగా కలశాలను భక్తిశ్రద్ధల మధ్య మోసుకొని ఆలయానికి వచ్చి అభిషేకాలు చేశారు. కార్యక్రమంలో సువర్ణ భారతి అనిల్ కుమార్, కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# తెలుగు తమ్ముళ్లకు సన్మానం



నిమ్మల శ్రీధర్, బాలకృష్ణచౌదరిని సన్మానిస్తున్న దృశ్యం

**గోరంట్ల, ఆగస్టు 10 ప్రభాతవార్త**

కర్ణాటక తెలుగు ప్రజా సమితి ఆధ్వర్యంలో ఆదివారం గోరంట్ల పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ ఏర్పాటు చేసిన మెగా హెల్త్ క్యాంపులో భాగంగా గోరంట్లకు విచ్చేసిన కర్ణాటక తెలుగు ప్రజా సమితి ప్రధాన కార్యదర్శి బి.బాబు రాజేంద్రకుమార్, దేవదానం, జిమ్ రమేష్, సంజీవ, బాదుల్లా తదితరులు పాల్గొని ఘనంగా సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి పెనుకొండ శ్రీనివాసులు, గోరంట్ల మండల కన్వీనర్ గుత్తా బాలకృష్ణచౌదరి, టిడిపి మండల యువ నాయకులు నిమ్మల శ్రీధర్‌లను ఘనంగా సత్కరించారు. ఇలాగే ప్రజాసేవకు అంకితం కావాలని రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ అడుగు జాడల్లో నడవాలని కోరారు. అనంతరం శాలువాలు, పూలమాలలతో వారిని ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బాబుల్‌రెడ్డి, కురుబ మహేంద్ర, గంగంపల్లి సుబహన్, శ్రీనివాసులు, హరి, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కూడలి మధ్యలో విద్యుత్ స్తంభం... ట్రాఫిక్‌కు అంతరాయం

- ప్రమాదాలు జరుగుతున్నా పట్టించుకోని మున్సిపల్ అధికారులు



ట్రాఫిక్‌కు అంతరాయంగా మారిన విద్యుత్ స్తంభం

**గుంతకల్లు, ఆగస్టు 10 ప్రభాతవార్త**

అసలే ఇరుకు రోడ్లతో పట్టణ ప్రజలు నిత్యం ట్రాఫిక్ సమస్యలను ఎదుర్కొంటున్నారు. ప్రధానంగా ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కసాపురం శ్రీనెట్టికంటి ఆంజనేయస్వామి దేవాలయానికి వెళ్లే భక్తుల పరిస్థితి చెప్పనక్కర్లేదు. మంగళ, శనివారాలతో పాటు, శ్రావణమాసం నెలలో నెట్టికంటి ఆంజనేయస్వామి దర్శనార్థం వేలాది మంది భక్తులు ఆ రోడ్డుగుండా వెళుతుంటారు. ఆ సమయాల్లో 4 కిలోమీటర్లు దూరమున్న కసాపురం వెళ్లడానికి దాదాపు 40 నిమిషాల సమయం పడుతుందంటే వారి పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. మార్కెట్ రోడ్డు మేఘన బార్ వద్ద నాలుగు రోడ్ల కూడళ్లు కలుస్తాయి. ఈ కూడలి మధ్యలో విద్యుత్ స్తంభం వుండడంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. ఎదురెదురుగా వచ్చే వాహనదారులకు ఒకరికొకరు కనిపించక వాహనాలు ఢీ కొట్టుకుని ప్రమాదాలు జరిగిన సందర్భాలు వున్నాయి. దీనికి తోడు విద్యుత్ స్తంభానికి బ్యానర్లు కడుతుండడంతో సమస్య మరింత జఠిలమైంది. ఎదురుగా వచ్చే వాహనాలు ఏమాత్రం కనిపించవు. పక్కనే బార్ వుండడంతో మందుబాబులు మద్యం మత్తులో ఇష్టానుసారంగా వాహనాలు నడుపుతూ ప్రమాదాలకు కారణమవుతున్నారు. ఈ ప్రాంతంలో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై కౌన్సిల్ సమావేశంలో సంబంధిత కౌన్సిలర్ అధికారులకు విన్నవించినా పట్టించుకోవడంలేదు. గత నెల జూలై 25న జరిగిన కౌన్సిల్ సమావేశంలో కూడా కౌన్సిలర్ నాగరత్న విద్యుత్ ఫోల్‌ను తొలగించి ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలని కోరారు. రెండు మూడు రోజుల్లో స్తంభాన్ని తొలగిస్తామన్న టౌన్ ప్లానింగ్ అధికారులు ఇంతవరకు అతీగతీ లేదు. ప్రజా సమస్యల పట్ల అధికారులకు ఎంత నిబద్ధత వుందోనని పట్టణ ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా అధికారులు నిర్లక్ష్యం వీడి ట్రాఫిక్‌కు అంతరాయంగా వున్న విద్యుత్ స్తంభాన్ని తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

# గుత్తి మార్కెట్ యార్డ్ చైర్మన్‌గా ప్రతాప్





మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రతాప్, వైస్‌చైర్మన్ మాలిక్‌బాష

**గుత్తి, ఆగస్టు 10 ప్రభాతవార్త**

గుత్తి మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్‌గా జక్కల చెరువు గ్రామానికి చెందిన గుర్రాల సూర్యప్రతాప్, వైస్‌చైర్మన్‌గా పామిడికి చెందిన మాలిక్‌బాషతో పాటు కమిటీని ఏర్పాటు చేస్తూ ఆదివారం ఎక్స్ అఫీషియో రాష్ట్ర ప్రత్యేక కార్యదర్శి రాజశేఖర్ ఉత్తర్వులు జారీ చేశారు. సభ్యులుగా సుబ్బలక్ష్మి, హరికృష్ణ, భారతి, నాగవీరమ్మ, ఓబులయ్య, ఓబులేసు, రంగారెడ్డి, లక్ష్మి, సరస్వతి, వెంకటేష్, కృష్ణాబాయి, పెద్దయ్య, నాగేశ్వరరావులను నియమించారు. త్వరలో కమిటీ ప్రమాణ స్వీకారం చేయనుంది. వీరి పదవీకాలం సంవత్సరం వరకు కొనసాగుతుంది

# వేర్వేరు సంఘటనల్లో ఇరువురు ఆత్మహత్య

**గుత్తి, ఆగస్టు 10 ప్రభాతవార్త**



రైలు కిందపడి వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న దృశ్యం

గుత్తి జీఆర్పి పరిధిలో ఆదివారం వేర్వేరు ప్రాంతాల్లో ఇరువురు రైలు కిందపడి ఆత్మహత్యకు పాల్పడ్డారు. వివరాలు ఇలా వున్నాయి. గుత్తి - తిమ్మనచెర్ల నడుమ ఓబులాపురం గ్రామ సమీపంలో ఆ గ్రామానికి చెందిన రామకృష్ణ (45) అనే వ్యక్తి అనారోగ్య కారణంగా జీవితంపై విరక్తి చెంది రైలు కిందపడి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. అదేవిధంగా గుత్తి - తురకపల్లి స్టేషన్ నడుమ గుర్తు తెలియని యువకుడు (20) రైలు కిందపడి ఆత్మహత్యకు పాల్ప డ్డాడు. ఈ సంఘటనలపై రైల్వే పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# గౌడ కార్పోరేషన్ చైర్మన్‌తో మాజీ ఎమ్మెల్యే భేటీ



గౌడ కార్పోరేషన్ చైర్మన్ వెంకట గురుమూర్తిని సన్మానిస్తున్న దృశ్యం

**గుంతకల్లు, ఆగస్టు 10 ప్రభాతవార్త**

గౌడ కార్పోరేషన్ చైర్మన్ వెంకటగురుమూర్తితో మాజీ ఎమ్మెల్యే, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆర్.జితేంద్రగౌడ్ ఆదివారం ఆయన స్వగృహంలో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయనకు యువనేత పవన్‌కుమార్‌గౌడ్, కుటుంబ సభ్యులు, పార్టీ శ్రేణులు శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు కేశప్ప, కురుబ చంద్రశేఖర్, శ్రీరాములుగౌడ్ పాల్గొన్నారు.

# ఘనంగా శంకరంబాడి సుందరాచారి జయంతి వేడుకలు





నివాళులు అర్పిస్తున్న దృశ్యం

**గుత్తి, ఆగస్టు 10 ప్రభాతవార్త**

గుత్తిలోని పెన్షనర్ల కార్యాలయంలో ఆదివారం శంకరంబాడి సుందరాచారి 111వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మా తెలుగు తల్లికి మల్లెపూ దండ అనే పద్యాన్ని రచించిన ఘనత ఆయనదేనని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి కుల్లాయిబాబు, రామమోహన్, షెక్షావలి, శామ్యూల్, నారాయణరెడ్డి, గోవిందప్ప, నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ హాస్టళ్లలో అభివృద్ధి పనులు నాసిరకంగా చేశారు..!

-హరిత దివ్యాంగుల సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు బి.మోహన్‌నాయక్



ఉరవకొండలోని ప్రభుత్వ బాలుర హాస్టల్ ఆవరణంలో నిలబడిన వర్షపునీరు

**ఉరవకొండ, ఆగస్టు 10 ప్రభాతవార్త**

ఉరవకొండ పట్టణంలోని ప్రభుత్వ ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ హాస్టళ్లలో లక్షలాది రూపాయల నిధులు వెచ్చించి నాశిరకంగా అభివృద్ధి పనులు నిర్వహించారని హరిత దివ్యాంగుల సేవా సమతి రాష్ట్ర అధ్యక్షులు బి.మోహన్‌నాయక్ వాపోయారు. ఆదివారం ఆయన పట్టణంలోని వివిధ హాస్టళ్లను సందర్శించి విద్యార్థులతో సమావేశమై సమస్యలపై ఆరా తీశారు. సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులకు మౌళిక సదుపాయాలు మెరుగుపర్చాలని ప్రభుత్వం నిధులు మంజూరు చేయగా చేపట్టిన పనులను స్థానిక, జిల్లా అధికారుల పర్యవేక్షణ సరిగ్గా లేకపోవడంతో పనుల్లో నాణ్యత లోపించిందన్నారు. వర్షం వస్తే గదుల్లోపలికి నీరు వస్తోందని ఇనుప తలుపులు, స్విచ్ బోర్డులు షాక్ కొడుతున్నాయని విద్యార్థులు వాపోతున్నారన్నారు. గత ప్రభుత్వంలో ప్రారంభమైన వివిధ హాస్టళ్ల భవనాల నిర్మాణాలు బిల్లులు మంజూరు కాకపోవడంతో అర్ధాంతరంగా నిలిచిపోయాయన్నారు. జిల్లా క్వాలిటీ కంట్రోల్ అధికారులు హాస్టళ్లను సందర్శించి ఇటీవలి కాలంలో జరిగిన అభివృద్ధి పనుల నాణ్యతను పరిశీలించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# ఆలయ పరిసరాల్లో 200 మొక్కలు నాటిన హెల్పింగ్ హ్యాండ్స్ అసోసియేషన్



పెన్నహోబిళం లక్ష్మినరసింహస్వామి ఆలయ ఆవరణంలో మొక్కలు నాటుతున్న హెల్పింగ్ హ్యాండ్స్ అసోసియేషన్ సభ్యులు

**ఉరవకొండ, ఆగస్టు 10 ప్రభాతవార్త**

మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిళం లక్ష్మినరసింహస్వామి ఆలయ పరిసరాల్లో హెల్పింగ్ హ్యాండ్స్ అసోసియేషన్ ఆదివారం వివిధ రకాల 200 మొక్కలు నాటింది. కాలసముద్రం గురుకుల పాఠశాలలో 1988లో 10వ తరగతి చదివిని పూర్వవిద్యార్థులు ఉదయం ఆలయాన్ని సందర్శించి ఆలయ కార్యనిర్వహణ అధికారి సాకే రమేష్‌బాబును సంప్రదించి మొక్కలు నాటేందుకు అనుమతులు తీసుకొని ఆలయానికి వచ్చే భక్తులకు నీడ సౌకర్యాన్ని అందించి ఉపయోగపడే మొక్కలను నాటారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ 37 సంవత్సరాల క్రితం కాలసముద్రం గురుకుల పాఠశాలలో చదివిన తామందరం ప్రస్తుతం వివిధ వృత్తులు, ఉద్యోగ, వ్యాపారాల్లో స్థిరపడ్డామని అయితే తమ వంతుగా సమాజానికి సేవచేయాలని హెల్పింగ్ హ్యాండ్స్ అసోసియేషన్‌ను నెలకొల్పి తద్వారా సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. అందులో భాగంగా ప్రసిద్ధ పుణ్యక్షేత్రం, పర్యాటక క్షేత్రమైన పెన్నహోబిళం లక్ష్మినరసింహస్వామి ఆలయ పరిసరాల్లో మొక్కలు నాటడాన్ని దైవ కార్యంగా భావిస్తున్నామన్నారు. అనంతరం ఆలయ ఈవో సాకే రమేష్‌బాబును సన్మానించి ఆయనతోపాటు అర్చకులతో కలిసి గ్రూప్ ఫోటో దిగారు.

# వైభవంగా ప్రారంభమైన రాఘవేంద్రస్వామి 354వ ఆరాధన మహోత్సవం

**ఉరవకొండ, ఆగస్టు 10 ప్రభాతవార్త**



ఉరవకొండ పట్టణంలోని రామ్‌నగర్‌లో గల మంత్రాలయ రాఘవేంద్రస్వామి శాఖా మఠంలో స్వస్తిశ్రీ విశ్వావసునామ సంవత్సరం శ్రావణ బహుళ పాడ్యమి ఆదివారం రాఘవేంద్రస్వామి 354వ ఆరాధన మహోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. రాఘవేంద్ర స్వామి మఠం ప్రస్తుత పీఠాధిపతులైన 1008 సుబుధేంద్ర తీర్థ శ్రీపాదుల వారి ఆజ్ఞానుసారం ప్రారంభమైన ఉత్సవాల్లో భాగంగా తొలిరోజు పూర్వారాధన పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధల నడుమ జరిగాయి. ఉదయం నిర్మల్య విసర్జనము, వేదపారాయణం, అష్టోత్తర పారాయణ సహిత క్షీరాభిషేకం, పంచామృతాభిషేకం, పాదపూజ, కనకాభిషేం నిర్వహించారు. మధ్యాన్నం అలంకారము, తులసి అర్చన, హస్తోదకం మహా మంగళహారతి కార్యక్రమాలు కొనసాగాయి. సాయంత్రం రజత రథోత్సవం భజన కార్యక్రమాలు, స్వస్తివాచనం, దాసవాణి మహా మంగళహారతి కార్యక్రమాలు నిర్వహించారు. ఆరాధనోత్సవాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మాజీ మంత్రి బుగ్గన కుమారుడి వివాహ వేడుకలో కోనా మురళి

**గుత్తి, ఆగస్టు 10 ప్రభాతవార్త**



మాజీ మంత్రిని సత్కరిస్తున్న దృశ్యం

రాష్ట్ర మాజీ ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి కుమారుడు బుగ్గన అర్జున్ రెడ్డి వివాహ వేడుకకు గుత్తి మాజీ ఎంపిపి, డోన్ నియోజక వర్గం వైకాపా పరిశీలకుడు కోనా మురళీధర్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో జరిగిన వివాహ వేడుకలో వైసిపి రాష్ట్ర నాయకులు సజ్జల రామకృష్ణా రెడ్డి, వైవి సుబ్బారెడ్డి, మాజీ మంత్రులు రఘువీరారెడ్డి, రోజా, రజనితో పాటుగా కోనా మురళీధర్‌రెడ్డి వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కోనా శ్రీలతరెడ్డి, నిశాంత్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# సీపీఐ పట్టణ కార్యదర్శిగా సాకే గోపీనాథ్, సహాయ కార్యదర్శిగా ఎస్ఎండి గౌస్

**గుంతకల్లు, ఆగస్టు 10 ప్రభాతవార్త**

సీపీఐ పట్టణ కార్యదర్శిగా సాకే గోపీనాథ్ రెండోసారి, సహాయ కార్యదర్శిగా ఎస్ఎండి గౌస్ మూడోసారి ఎంపికయ్యారు. ఈనెల 9,10న జరిగిన పట్టణ 14వ మహాసభల సందర్భంగా అధినాయకత్వం నూతన కమిటీలను ప్రకటించారు. వారి సేవలను గుర్తించి వారికి మరోసారి అవకాశం కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమకు అవకాశం కల్పించిన అధినాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా సమస్యలతో పాటు, పార్టీ బలోపేతానికి తమ వంతు కృషి చేస్తామని వారు తెలిపారు.



సాకే గోపీనాథ్



ఎస్ఎండి గౌస్

